## క్లుప్తంగా

### నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

హన్మకొండ: హనుమకొండలోని పలు ప్రాంతాల్లో ఈనెల 25న విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగనుందని ఎన్పీడీసీఎల్ హనుమకొండ డీఈ జి.సాంబరెడ్డి తెలిపారు. కాజీపేట పోలీస్‌స్టేషన్ ప్రాంతం, విష్ణుప్రియ వాటర్ ట్యాంక్, కాజీపేట మెయిన్ రోడ్డు, డీమార్ట్ షాపింగ్ మాల్, రహమత్‌నగర్ ప్రాంతాల్లో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

### తోటబడిలో సాహిత్య పోటీలు

హన్మకొండ చౌరస్తా: హనుమకొండ కుమార్‌పల్లిలోని సెయింట్ జోసెఫ్ (తోటబడి) స్కూల్‌లో ఆదివారం వ్యాసరచన, క్విజ్, మాక్ పార్లమెంట్, డాక్యుమెంటరీ, స్పెల్‌బీ, లైవ్ రిపోర్టింగ్ వంటి 12 అంశాల్లో విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. ముగింపు వేడుకలకు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ పోతుల శ్రీమన్నారాయణ, స్కూల్ ప్రావిన్షియల్ సుపీరియర్ సిస్టర్ మార్గరేట్, కరస్పాండెంట్ ఫాతిమా, ప్రిన్సిపాల్ మేరీజయ, అధ్యాపకురాలు ఆల్ఫోన్స్, తదితరులు పాల్గొన్నారు.

### కేసీఆర్ చిత్రం వీక్షణ



హన్మకొండ: జబర్దస్త్ నటుడు రాకింగ్ రాకేష్ నటించి, నిర్మించిన 'కేసీఆర్' చిత్రాన్ని బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్‌భాస్కర్ వీక్షించారు. వరంగల్‌లోని రామ్ లక్ష్మణ్ థియేటర్‌లో చిత్ర యూనిట్‌తో కలిసి సినిమాను ఆదివారం తిలకించారు. ముందుగా హీరో రాకేష్, దర్శకుడు అంజీ, నటీనటులతో కలిసి వినయ్‌భాస్కర్.. భద్రకాళి ఆలయంలో పూజలు చేశారు.

### పడిపూజ వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ



హన్మకొండ కల్చరల్: వరంగల్ భద్రకాళి రోడ్డులోని శ్రీధర్మశాస్త్ర అయ్యప్ప దేవాలయంలో డిసెంబర్ 11న నిర్వహించనున్న మహా పడిపూజ కార్యక్రమ వాల్‌పోస్టర్లను అటవీ పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఆవిష్కరించారు. ఖిలా వరంగల్ క్రీడామైదానంలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో దేవాలయ వ్యవస్థాపకుడు టీఆర్ బాలసుబ్రమణ్యశర్మ, నిర్వహక అర్చకుడు గణపతిశర్మ.. మంత్రి సురేఖకు స్వామివారి శేషవస్త్రాలు, ప్రసాదాలు అందజేసి మహా పడిపూజకు హాజరు కావాలని కోరారు. కార్యక్రమంలో నగర మేయర్ గుండు సుధారాణి, రఘుగురుస్వామి పాల్గొన్నారు.

### 'శ్వేతార్క' వన భోజనాలు



కాజీపేట: కాజీపేట పట్టణ శివారులోని మామిడి తోటలో భక్తులతో కలిసి శ్వేతార్క మూలగణపతి దేవాలయ కార్యకర్తలు ఆదివారం కార్తీక వనభోజనాలు చేశారు. ఆలయ వ్యవస్థాపక అధ్యక్షుడు ఐనవోలు వెంకటేశ్వర్లు శర్మ ఆధ్వర్యంలో పండితులు మహాశివుడికి అభిషేకాలు, అర్చనలు, తులసి చెట్టు కింద సామూహిక రమా సమేత సత్యనారాయణస్వామి వ్రతాలు నిర్వహించారు.

### ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన



ఖిలా వరంగల్: ట్రాఫిక్ నిబంధనలపై ప్రతిఒక్కరూ అవగాహన పెంచుకోవాలని ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ అన్నారు. శంభునిపేటలోని రెనాల్డ్స్ హైస్కూల్‌లో ప్రిన్సిపాల్ నామాల శ్రీధర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ట్రాఫిక్ నిబంధనలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తేనే సురక్షిత ప్రయాణాన్ని కొనసాగించవచ్చని వివరించారు. కార్యక్రమంలో చైర్మన్ శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, ఏజీఎం రాజేశ్వర్, కిరణ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### బొడ్రాయి పంచమ వార్షికోత్సవం

ఖిలా వరంగల్: ఖిలా వరంగల్ పడమరకోట జంక్షన్‌లో ప్రతిష్ఠించిన లక్ష్మి, భూలక్ష్మి సహిత (బొడ్రాయి) పంచమ వార్షిక మహోత్సవ పూజలు ఆదివారం ప్రారంభమయ్యాయి. వేద పండితులు పాలకుర్తి సుబ్రమణ్యం శర్మ, కుసుమ రామకృష్ణ శాస్త్రి బృందం సభ్యులు, బొడ్రాయి ప్రతిష్ఠాపన కమిటీ అధ్యక్షుడు ఇనుమల మల్లేశం ఆధ్వర్యంలో గ్రామ దేవత బొడ్రాయికి ఆదివారం విశేష పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో కమిటీ ప్రతినిధులు సాగర్ల శ్రీనివాస్, బైరబోయిన దామోదర్, గజ్జెల శ్యామ్, పుప్పాల రాజేందర్, మిట్టపెల్లి వెంకన్న, దిండిగాల సోమేశ్వర్, బొల్లలింగం, బెల్లంకొండ సుధాకర్ పాల్గొన్నారు.

# సృజనాత్మకతను వెలికి తీసేందుకు..

- సాక్షి ఆధ్వర్యంలో స్పెల్ బీ, మ్యాథ్స్ బీ నిర్వహణ



తాళ్ల పద్మావతి ఇంజనీరింగ్ కళాశాలలో పరీక్షను పరిశీలిస్తున్న కళాశాల డైరెక్టర్ తాళ్ల చైతన్య

కాజీపేట: విద్యార్థుల్లో అంతర్లీనంగా దాగిఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు 'సాక్షి' ఆధ్వర్యంలో స్పెల్ బీ, మ్యాథ్ బీ జిల్లా స్థాయి పరీక్షలను సోమిడి శివారులోని తాళ్ల పద్మావతి ఇంజనీరింగ్ కళాశాలలో ఆదివారం నిర్వహించారు. ప్రాథమిక స్థాయిలో విజయం సాధించిన ఉమ్మడి వరంగల్ జిల్లాలోని వివిధ పాఠశాలల విద్యార్థులు పోటాపోటీగా తలపడి తమ ప్రతిభాపాటవాలను పరీక్షించుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి వరంగల్ సాక్షి బ్రాంచ్ మేనేజర్ వి.శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు ఇలాంటి పోటీ పరీక్షల్లో పాల్గొనడం వల్ల ఇంగ్లిష్, గణితంపై పట్టు వస్తుందని వివరించారు. ఇలాంటి పోటీ పరీక్షల్లో పాల్గొనాలనుకుంటే 94424 50551 నంబర్‌లో సంప్రదించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమానికి ప్రెజెంటింగ్ స్పాన్సర్‌గా డ్యూక్స్ వ్యాపి, అసోసియేట్ స్పాన్సర్‌గా ట్రిప్స్ ఇంటర్నేషనల్ స్కూల్ రాజమండ్రి వారు వ్యవహరిస్తున్నారని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సాక్షి బ్యూరో ఇన్‌చార్జ్ గడ్డం రాజిరెడ్డి, ఈవెంట్స్ మేనేజర్ ఎన్.సుమన్ గుప్తా, ఎడిషన్ ఇన్‌చార్జ్ లింగయ్య, తాళ్ల పద్మావతి డైరెక్టర్లు తాళ్ల వంశీ, చైతన్య, ప్రిన్సిపాల్ అఫ్‌జాల, దోమ మహేందర్ రెడ్డి, సౌమ్యతో పాటు సాక్షి బృందం సభ్యులు పాల్గొన్నారు. ఈ పోటీ పరీక్షల్లో పాల్గొన్న విద్యార్థుల మనోగతాన్ని వారి మాటల్లో..

SAKSHI SPELL Bee 2024-25 | SAKSHI MATH BEE 2024-25

#### ప్రతీ విషయంపై పట్టు లభిస్తుంది



సాక్షి ఆధ్వర్యంలో నిర్వహించిన స్పెల్‌బీ పరీక్షలో పాల్గొనడం వల్ల కొత్త విషయాలు తెలుస్తున్నాయి. ప్రతీ విషయంపై పట్టు లభిస్తుంది. భవిష్యత్‌లో పోటీ పరీక్షలు, ఉన్నత చదువుల కోసం ఈ పరీక్షలు ఎంతగానో దోహదపడుతాయి.

- సీహెచ్.రిషి, 8వ తరగతి, భవిష్య హైస్కూల్

#### ఆనందంగా ఉంది



మ్యాథ్ బీ పరీక్ష రాయడంతో ఆనందంగా ఉంది. ఈ పరీక్ష రాయడం వల్ల పోటీ పరీక్షల్లో తక్కువ సమయంలో ఎక్కువ సమాధానాలు ఎలా రాయాలో తెలిసింది.

- మోక్షిత్, 2వ తరగతి, సెయింట్ పీటర్స్ స్కూల్

#### మొదటిసారి రాసి విజయం సాధించా



సాక్షి స్పెల్‌బీ పరీక్షను తొలిసారిగా రాసి విజయం సాధించి జిల్లా స్థాయికి చేరుకున్నా. ఈ పరీక్ష రాయడం నాకు చాలా ఆనందంగా ఉంది. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక అవుతానని అనుకుంటున్నాను.

- బి.హేమలత, 8వ తరగతి, తేజస్వీ హైస్కూల్

#### ఆంగ్లంపై పట్టు వచ్చింది



ఇలాంటి పోటీ పరీక్షల్లో పాల్గొనడం వల్ల మాలాంటి విద్యార్థులకు ఆంగ్లం, గణితంపై భయం పోయి మంచి పట్టు వస్తుంది.

- కె.రిత్విక్, 4వ తరగతి, ఎలైట్ స్కూల్

#### రాష్ట్రస్థాయి పోటీల కోసం ప్రయత్నిస్తా



సాక్షి ప్రాథమిక స్థాయిలో విజయం సాధించి జిల్లా స్థాయి పోటీ పరీక్షలో పాల్గొన్న అనుభవంతో రాష్ట్రస్థాయికి వెళ్లేందుకు ప్రయత్నిస్తా. సాక్షి నిర్వహిస్తున్న స్పెల్ బీ పరీక్షల్లో పాల్గొనడం వల్ల పోటీ పరీక్షలు రాసే భయం పోయింది.

- విష్ణుకృతిక్, 5వ తరగతి, షైన్ హైస్కూల్

#### పై చదువులకు ఎంతో ఉపయోగకరం



ఇలాంటి పరీక్షలు.. పై తరగతుల్లో వచ్చే గణిత విద్యకు వారధిగా నిలుస్తాయి. గణితంపై పట్టు సాధించేందుకు ఈ పరీక్షలు ఉపయోగపడుతాయి.

- బి.జశ్విత, 4వ తరగతి, తాళ్ల పద్మావతి ఇంటర్నేషనల్ స్కూల్

#### గణితంలో కొత్త ఫార్ములాలు నేర్చుకున్నా



సాక్షి మ్యాథ్ బీ పోటీ పరీక్షకు ప్రిపేర్ అయ్యేటప్పుడు చాలా కొత్త పదాలు, వాటి అర్థాలు తెలుసుకున్నాను. ఇలాంటి పోటీ పరీక్షలు నిర్వహిస్తున్నందుకు సాక్షికి ధన్యవాదాలు.

- చింతల శ్రీహిత, 4వ తరగతి, రామన్ హైస్కూల్

#### 'సాక్షి'కి ధన్యవాదాలు



సాక్షి స్పెల్ బీ, మాథ్స్ బీ పరీక్షలు విద్యార్థుల భవిష్యత్‌కు ఎంతగానో దోహదపడుతాయి. వారిలోని సృజనాత్మకతను వెలికి తీసేందుకు ఇలాంటి పరీక్షలు చాలా ఉపయోగపడతాయి. మా కళాశాలలో ఈ పరీక్షలు నిర్వహించే అవకాశం కల్పించిన సాక్షి యాజమాన్యానికి నా ప్రత్యేక ధన్యవాదాలు.

- తాళ్ల చైతన్య, డైరెక్టర్, తాళ్ల పద్మావతి కళాశాల

### బన్సల్ స్కాలర్‌షిప్ టెస్ట్‌కు స్పందన



పరీక్ష రాస్తున్న విద్యార్థులు

నయీంనగర్: హనుమకొండ నయీంనగర్‌లోని వాగ్దేవి డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో బన్సల్ క్లాసెస్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన స్కాలర్‌షిప్ పరీక్షకు విశేష స్పందన లభించిందని నిర్వాహకులు తెలిపారు. నగరంలోని 1,243 మంది పదో తరగతి విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారని పేర్కొన్నారు. ఈ పరీక్షలో ప్రతిభ కనబరిచిన వారికి 10నుంచి 90 శాతం వరకు ఫీజులో రాయితీ కల్పిస్తామని కళాశాల చైర్మన్ వీవీ.రమణారెడ్డి, డైరెక్టర్లు పల్లా సుజనారెడ్డి, పింగిలి ప్రదీప్‌రెడ్డి, ప్రిన్సిపాల్ పొన్నం రాజు తెలిపారు.

### పూర్వ విద్యార్థుల గోల్డెన్ జూబ్లీ



సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

హన్మకొండ: సంగెం మండలం బొల్లికుంట జెడ్పీహెచ్ఎస్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం హనుమకొండలోని సుబేదారిలో ఆదివారం జరిగింది. 1974లో పదో తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు గోల్డెన్ జూబ్లీ సంబరాలు జరుపుకున్నారు. చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకుని రోజంతా సందడిగా గడిపారు. సమ్మేళనంలో నిర్వహణ కమిటీ బాధ్యుడు దొంతి సుదర్శన్‌రెడ్డి, సమ్మయ్య, సత్యనారాయణరావు, భాస్కర్‌రెడ్డి, ఎస్.వెంకట్రావు నర్సయ్య, ఓదెలు, మొగిలి, ఆర్.రాంచంద్రారెడ్డి, వసుధ, తదితరులు పాల్గొన్నారు.

## 'బీజేపీ విధానాలను ఎండగట్టాలి'

రామన్నపేట: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న మతోన్మాద, ప్రజా విచ్ఛిన్న విధానాలను ప్రజలంతా ఉద్యమాల ద్వారా తిప్పికొట్టాలని సీపీఎం వరంగల్ జిల్లా కార్యదర్శి సీహెచ్.రంగయ్య పిలుపునిచ్చారు. రామన్నపేట రఘునాథ్ కాలనీలోని పార్టీ కార్యాలయంలో రామన్నపేట ఏరియా 8వ మహాసభ ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా రంగయ్య, జిల్లా కార్యదర్శివర్గ సభ్యురాలు నల్గొండ రత్నమాల మాట్లాడారు. కార్పొరేట్ శక్తులకు దేశ సంపదను కట్టబెడుతూ ప్రజలపై బీజేపీ ప్రభుత్వం అనేక భారాలు మోపుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. అనంతరం ఇటీవల మరణించిన పార్టీ నాయకులకు సంతాపం తెలుపుతూ జోహార్లు అర్పించారు. రామన్నపేట ఏరియా కార్యదర్శి సింగారపు బాబు కార్యదర్శి నివేదిక ప్రవేశపెట్టగా ప్రతినిధులందరూ రామన్నపేట ఏరియా, కరీమాబాద్ ఏరియా కమిటీలను ఒకే కమిటీగా ప్రకటిస్తూ 21 మంది సభ్యులతో నూతన కమిటీ ఎన్నుకున్నారు. నూతన కార్యదర్శిగా సింగారపు బాబు మరోసారి ఎన్నికయ్యారు. అరూరి కుమార్, రంగరాజు విజయ, ఎండీ.ఆలం, చెవుల శ్రీనివాస్, శివ కొల్లోజు, రమేష్, దామర శ్రీనివాస్, కందుకూరి రమేష్, సౌరం ఆనందం, ధర్పల్లి కుమారస్వామి, సింగారపు కృష్ణ పాల్గొన్నారు.

## కార్మికులకు కనీస వేతనాలు అందించాలి



సభలో మాట్లాడుతున్న ఏసురత్నం

న్యూశాయంపేట: గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్‌లో పనిచేస్తున్న కార్మికుల కనీస వేతనాలు అందించాలని ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏసురత్నం డిమాండ్ చేశారు. హనుమకొండ బాలసముద్రం కార్యాలయంలో జిల్లా ప్రథమ మహాసభ వేల్పుల సారంగపాణి అధ్యక్షతన ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా ఏసురత్నం మాట్లాడుతూ గత ప్రభుత్వం కార్మికుల సమస్యలను పట్టించుకోలేదని విమర్శించారు. జిల్లాలో ఈఎస్ఐ సదుపాయం లేక కార్మికులకు వైద్యం అందడం లేదని వాపోయారు. సభ అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సారంగపాణి, ప్రధాన కార్యదర్శిగా ధర్మరాజు ఉపాధ్యక్షులుగా దయాకర్, ఎస్‌కే.షమీమ్, కోశాధికారిగా ఎల్లస్వామిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## పద్మశాలీలు రాజకీయ శక్తిగా ఎదగాలి



పూజలు చేస్తున్న మేయర్, పద్మశాలి ప్రతినిధులు

ఖిలా వరంగల్: పద్మశాలీలు పార్టీలకు అతీతంగా సంఘటితమై సామాజిక, ఆర్థిక, రాజకీయ శక్తిగా ఎదగాలని మేయర్ గుండు సుధారాణి, పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు ఆడెపు రవీందర్ సూచించారు. కార్తీకమాసం వన మహోత్సవం సందర్భంగా కాకతీయుల రాజధాని ఖిలా వరంగల్‌కోటలోని క్రీడా మైదానంలో వరంగల్ జిల్లా, పట్టణ పద్మశాలి ప్రతినిధుల ఆధ్వర్యంలో పద్మశాలీల కార్తీక వనభోజన మహోత్సవ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ, మేయర్ గుండు సుధారాణి, జిల్లా అధ్యక్షుడు రవీందర్ హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో పద్మశాలీల ప్రతినిధులు వడ్నాల నరేందర్, కుసుమ సతీష్‌బాబు, గోరంటల రాజు, బైరి శ్యామ్, చిప్ప వెంకటేశ్వర్లు, బత్తుల కుమారస్వామి, బాసాని శ్రీనివాస్, కామేశ్వర్‌రావు, సుధాకర్, చందర్‌బాబు, కూచన క్రాంతి కుమార్, అకెన వెంకటేశ్వర్లు, రవీందర్, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య మహాసభ వనభోజనాలు



వనభోజనాల్లో నాయకులు, మహిళలు

వరంగల్: వరంగల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో కోటిలింగాల గుడి దగ్గర ఆదివారం వన భోజనాల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళల నృత్యాలు అలరించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్యులు రోజంతా ఆనందంగా గడిపారు. అనంతరం ఉమ్మడి జిల్లాకు చెందిన కార్యవర్గాలకు సన్మానించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ వరంగల్ జిల్లా అధ్యక్షుడు దుబ్బ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి గార్లపాటి నాగేంద్రబాబు, కోశాధికారి గందె శ్రీనివాస్‌గుప్తా, జిల్లా మహిళా విభాగం, జిల్లా యువజన విభాగాలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

## స్నేహంలో పరస్పర తోడ్పాటు అవసరం



అభివాదం చేస్తున్న ఫౌండేషన్ బాధ్యులు

హన్మకొండ: స్నేహితుల మధ్య పరస్పర తోడ్పాటు అవసరమని బెస్ట్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ బాధ్యులు అన్నారు. హనుమకొండ కేఎల్ఎన్ రెడ్డి కాలనీలో బెస్ట్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ ఐదో వార్షికోత్సవం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు పులి దేవేందర్ మాట్లాడుతూ.. జీవిత ప్రయాణంలో స్నేహబంధం ఎంతో కీలమైందని అన్నారు. తాము అసోసియేషన్ ద్వారా సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. స్నేహితుల మధ్య ఎలాంటి ఆపద, సమస్య వచ్చినా సహకరించుకుంటున్నట్లు ఆయన చెప్పారు. ఈ సమావేశంలో అసోసియేషన్ ప్రతినిధులు పొన్నం రాజు, బోనాల రమేష్, పంతంగి భాస్కర్, రాజేందర్, సురేష్‌నాయుడు, రఘుమూర్తి, సంతోష్, మధు, నరేష్, పవన్, కళ్యాణ్, ప్రభాకర్, శ్రీను, ప్రసాద్, సాయికృష్ణ, సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

### సర్వేను వినియోగించుకోవాలి



ఖిలా వరంగల్: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేను పద్మశాలీలు వినియోగించుకోవాలని అఖిల భారత పద్మశాలి సంఘం పూర్వ జాతీయ అధ్యక్షుడు ఈగ మల్లేశం కోరారు. ఈమేరకు ఖిలా వరంగల్ వాకింగ్ గ్రౌండ్‌లో పద్మశాలీలు ఏర్పాటు చేసిన శ్రీమార్కండేయుడిని ఆదివారం దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సర్వే అధికారులకు పద్మశాలీలు తమ కులం పేరు చెప్పి నమోదు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఆడెపు రవీందర్, బచ్చు ఆనందం, వడ్నాల నరేందర్, గోరంటాల రాజు, కుసుమ సతీష్, బేతి అశోక్ బాబు తదితరులు పాల్గొన్నారు.

### 'క్రెడాయి' రక్తదాన శిబిరం

నయీంనగర్: తలసేమియా వ్యాధిగ్రస్తుల కోసం క్రెడాయి యూత్ వింగ్ ఆధ్వర్యంలో హనుమకొండ కేయూ క్రాస్ జంక్షన్ రిలయన్స్ కాంప్లెక్స్‌లో ఆదివారం మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి ప్రారంభించి మాట్లాడుతూ ప్రతిఒక్కరు రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. క్రెడాయి రాష్ట్ర అధ్యక్షుడు ప్రేమ్‌సాగర్ రెడ్డి, కోశాధికారి జగన్, క్రెడాయి వరంగల్ జిల్లా అధ్యక్షుడు తిరుపతి రెడ్డి, రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ విజయ్‌చందర్ రెడ్డి, టీపీసీసీ సభ్యుడు ఈవీ.శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు నాయిని అమరేందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి జె.మనోహర్, కోశాధికారి వెంకట మల్లారెడ్డి, అమర్ పాల్గొన్నారు.

## కష్టపడిన వారికి సముచిత స్థానం



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న రైతులు

హన్మకొండ చౌరస్తా: కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో ఉన్న పదేళ్లు వెన్నంటు ఉండి అండగా నిలబడిన ప్రతీఒక్కరికి సముచిత స్థానం కల్పిస్తామని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి భరోసా కల్పించారు. టీపీసీసీ మీడియా, కమ్యూనికేషన్ చైర్మన్ సామా రామ్మోహన్‌రెడ్డి అధ్యక్షతన ఎక్స్ వేదికగా ఆదివారం నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. గత బీఆర్ఎస్ హయాంలో పదేళ్లలో జరగని అభివృద్ధి గడిచిన పదినెలల్లో జరిగిందని అన్నారు. కొంతమంది సామాజిక మాధ్యమాలు, యూట్యూబ్ చానెళ్ల ద్వారా అవాస్తవాలను వాస్తవాలుగా చిత్రీకరిస్తూ ప్రజా ప్రభుత్వ ప్రతిష్ఠను అవమానిస్తున్నారని విమర్శించారు.

కుడా గ్రీన్ పార్క్ జోన్‌లోని భూముల సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడంపై హనుమకొండ వడ్డెపెల్లి రైతులు సంతోషం వ్యక్తం చేశారు. ఈమేరకు బాలసముద్రంలోని ప్రజాభవన్‌లో ఎమ్మెల్యేను కలిసి సన్మానించారు. మాజీ కార్పొరేటర్ నాగరాజు, రైతులు పాల్గొన్నారు.

కాజీపేట అర్బన్: 31వ డివిజన్ న్యూశాయంపేటలో త్రివేది సంతోషలక్ష్మీనర్సింహ స్వామి దేవాలయంలో పంచముఖ ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠాపన పూజలు జరిగాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆలయాన్ని సందర్శించి పూజలు చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ మామిండ్ల రాజు, దేవాలయ ఇన్‌చార్జ్ సత్యవతి, మోహన్‌రావు, బాబురావు, తిరుపతి, రమేష్ పాల్గొన్నారు.

## చిత్రలేఖనంతో సృజనాత్మకత పెంపు



సర్టిఫికెట్లు అందుకున్న చిన్నారులతో ఏసీపీ

హన్మకొండ చౌరస్తా: చిత్రలేఖనంతో విద్యార్థుల్లో సృజనాత్మకత పెంపొందుతుందని వరంగల్ సైబర్ క్రైమ్ ఏసీపీ కూజా విజయ్‌కుమార్ అన్నారు. సాగంటీస్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో హనుమకొండ పబ్లిక్‌గార్డెన్‌లో ఆదివాసీలు – జీవనశైలి అనే అంశంపై విద్యార్థులకు నాలుగు విభాగాల్లో చిత్రలేఖన పోటీలను ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెల్‌ఫోన్లతో కాలయాపన చేయకుండా డ్రాయింగ్, క్రీడలు, సంగీతంలో సాధన చేయాలని సూచించారు. అకాడమీ డైరెక్టర్ సాగంటి మంజుల మాట్లాడుతూ పిల్లలకు డ్రాయింగ్ పట్ల ఆసక్తి కల్గించేందుకు ప్రతినెలా పోటీలు నిర్వహించి, పాల్గొన్న ప్రతీ ఒక్కరికి సర్టిఫికెట్లు అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఆదర్శ లా కళాశాల వ్యవస్థాపకుడు బూర విద్యాసాగర్, ఆర్ట్ టీచర్లు రజినీకాంత్, ధనలక్ష్మి, అధ్యాపకుడు తిరుపతి, సంజన, విరాట్, సాయి పాల్గొన్నారు.

## సంక్షిప్తంగా

### వైద్య విద్యార్థికి సన్మానం

హసన్‌పర్తి: ఎంబీబీఎస్‌లో సీటు సాధించిన హసన్‌పర్తికి చెందిన మేకల సునీత – సుధాకర్ దంపతుల కుమార్తె మేకల ప్రీతిని మేకల వారి వంశస్తుల ఆధ్వర్యంలో ఆదివారం సన్మానించారు. కార్యక్రమంలో మేకల వారి వంశస్తుల అధ్యక్షుడు మేకల యుగంధర్, ప్రధాన కార్యదర్శి మేకల హరిశంకర్, సహాయ కార్యదర్శి రాజేందర్, కార్యవర్గ సభ్యులు సిద్ధార్థ, అశోక్, చెన్నయ్య, సుకుమార్ పాల్గొన్నారు.

### సత్యనారాయణ వ్రతం

ఖిలా వరంగల్: వరంగల్ శివనగర్‌లోని సీతారామచంద్ర స్వామి దేవాలయ ప్రాంగణంలో సామూహిక సత్యనారాయణ వ్రతాలు జరిగాయి. ఆలయ ప్రధాన పూజారి వెంకటేశ్వర చార్యులు, అభివృద్ధి కమిటీ శ్రీరాంరాజేష్, మంచాల కృష్ణమూర్తి ఆధ్వర్యంలో వ్రత పూజను నిర్వహించారు.

### 'ఒయాసిస్' వార్షికోత్సవం

హన్మకొండ చౌరస్తా: ఒయాసిస్ ఫెర్టిలిటీ సెంటర్ హనుమకొండ శాఖ మొదటి వార్షికోత్సవం ఆదివారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఫెర్టిలిటీ సెంటర్ డాక్టర్ జలగం కావ్యరావు మాట్లాడుతూ సంతానం లేని దంపతులకు సంతాన భాగ్యం కల్పిస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో వైద్యులు కృష్ణచైతన్య, అంజనీదేవి, విజయలక్ష్మి, భోజరాజు రోహిత్, ప్రసన్న పాల్గొన్నారు.

### ఎన్నికల హామీలు అమలు చేయాలి

వరంగల్: ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని అఖిల భారత కిసాన్ ఫెడరేషన్ జాతీయ కార్యదర్శి, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ మోర్తాల చందర్‌రావు కోరారు. రెండు లక్షల రుణమాఫీ, ఎకరాకు రూ.7,500, రూ.500 బోనస్‌తో పాటు ఎంఎస్‌పీ అమలు చేయాలని సూచించారు. ఈమేరకు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావును ఆదివారం కలిసి వినతిపత్రం అందజేశారు. జెండా రాకేష్, కొడగాని నర్సింగరావు పాల్గొన్నారు.

### ఏఐఎఫ్‌యూసీటీఓ సభ్యుడిగా సంజీవయ్య

విద్యారణ్యపురి: ఆల్ ఇండియా ఫెడరేషన్ ఆఫ్ యూనివర్సిటీస్ అండ్ కాలేజ్ టీచర్స్ అసోసియేషన్ (ఏఐఎఫ్‌యూసీటీఓ) జాతీయ కార్యవర్గ సభ్యుడిగా హనుమకొండలోని కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కళాశాల జువాలజీ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ డిగ్రీ కళాశాలల అధ్యాపకుల సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు డాక్టర్ సంజీవయ్యను నామినేట్ చేశారు.

### బీకేఎంయూ జిల్లా కమిటీ ఎన్నిక

మడికొండ: తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం (బీకేఎంయూ) హనుమకొండ జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శిగా కర్రె లక్ష్మణ్, జిల్లా అధ్యక్షుడిగా మునిగాల భిక్షపతిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కాగా, తమ నియామకానికి సహకరించిన నాయకులు బాలమల్లేశ్, కర్రె భిక్షపతి, ఎల్లేష్, శ్రీనివాస్‌కు వారు కృతజ్ఞతలు తెలిపారు.

### రేషన్ డీలర్ల నూతన కార్యవర్గం

ఖిలా వరంగల్: వరంగల్ జిల్లా అధ్యక్షుడు ధరావత్ మోహన్‌నాయక్ ఆధ్వర్యంలో జిల్లా ప్రధాన కార్యదర్శి దామోదర్ అధ్యక్షతన రేషన్ డీలర్ల మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎనుకున్నారు. అధ్యక్షుడిగా మంద భారతీ రామచంద్రం, ప్రధాన కార్యదర్శిగా మంద శ్రీవాణి మహేందర్ ఎన్నికయ్యారు.

### నేటి నుంచి మాలధారులకు అన్నదానం

కాజీపేట రూరల్: కాజీపేట రైల్వే దేవాలయ సముదాయంలోని హరిహరపుత్ర శ్రీధర్మశాస్త్ర అయ్యప్ప దేవాలయంలో 30వ మండల పూజ మహోత్సవాలు నిర్వహించనున్నారు. ఈనెల 25నుంచి డిసెంబర్ 25వ తేదీ వరకు ఆలయంలో అయ్యప్ప మాలధారులకు నిత్య అన్నదానం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. పూజారి శ్రీనివాస్‌శర్మ, బుర్ర జనార్దన్ గౌడ్, పిల్లల కుమారస్వామి, ఆవాల పురుషోత్తంరెడ్డి, పాక శ్రీనివాస్, వంగల నలినికాంత్, దేగల శ్రీధర్, రాజేష్‌కుమార్ పాల్గొన్నారు.

## మాలల సింహగర్జన పోస్టర్ ఆవిష్కరణ

హసన్‌పర్తి: డిసెంబర్ 1న హైదరాబాద్‌లో నిర్వహించ తలపెట్టిన మాలల సింహగర్జన వాల్‌పోస్టర్లను హసన్‌పర్తి మండల కేంద్రంలో ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాల మహానాడు హసన్‌పర్తి మండల అధ్యక్షుడు పోతరాజు ప్రభాకర్ మట్లాడుతూ సింహగర్జనకు హసన్‌పర్తి మండలం నుంచి మాల కులస్తులు అధిక సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు పోతరాజు రమేష్, పోతరాజు మల్లికార్జున్, పోతరాజు లక్ష్మీనారాయణ, పోతరాజు జ్ఞానేశ్వర్, సారంగం, రాజేందర్, పాపచ్చ, గణపతి, కనకం ప్రసాద్, పోతరాజు లిల్లీ, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

మడికొండ: మాలల సింహగర్జన సభను విజయవంతం చేయాలని అంబేడ్కర్ సంఘం సభ్యులు కోరారు. సంఘం అధ్యక్షుడు ఎడబోయిన ప్రభాకర్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పనికల శ్రీనివాస్, లక్ష్మీనారాయణ, కె.రాము, దండు మోహన్, దుర్గస్వామి, రాజ్‌కుమార్, నర్సయ్య పాల్గొన్నారు.